
అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 49 | ఆదివారం 5 ఏప్రిల్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-









# ఆంధ్ర ప్రీమియర్ లీగ్ జూన్‌లో నిర్వహిస్తాం

- విశాఖపట్నం కడప మంగళగిరిలో టోర్నమెంట్
- ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యాలయంలో ఏ పీ ఎల్ నిర్వహణకు గవర్నింగ్ కౌన్సిల్ ఎన్నికలు
- చైర్మన్ గా సుజయ్ కృష్ణ రంగారావు ఏకగ్రీవ ఎన్నిక
- సమావేశంలో పాల్గొన్న కేశినేని శివనాథ్ సానా సతీష్ బాబు

**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధివిజయవాడ:లిఏప్రిల్ 5**

భారత క్రికెట్ కంట్రోల్ బోర్డుకు అనుబంధంగా పనిచేస్తున్న ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రీమియర్ లీగ్ జూన్ నెల మొదటి వారంలోనిర్వహణకు ఆంధ్ర క్రికెట్ సంఘం ఘనంగా ఏర్పాటు చేయడానికి సర్వం సిద్ధం చేస్తుంది ఎందుకోసం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్అధ్యక్షులు కేశినేని శివనాథ్ రాష్ట్ర కార్యదర్శి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఇప్పటినుంచే ప్రయత్నాలు రెండు నెలలు ముందుగా ఏర్పాట్లకు సర్వం సిద్ధం చేస్తున్నారు ఏడాది ఆంధ్ర ప్రీమియర్ లీగ్ విశాఖపట్నం తో పాటు మంగళగిరి కడప పట్టణాల్లో నిర్వహించాలని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నిర్ణయించిన విషయం తెలిసిందే ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూన్ మొదటి వారం నుంచి ప్రారంభం కానున్న ఆంధ్ర ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ 5 నిర్వహణకు చక చకా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏ పి ఎల్) నిర్వహణ కోసం ప్రతి సీజన్ - మిగతా2లో



# రేపు తాడిపత్రికి సీఎం చంద్రబాబు

- యాడికిలో నిర్వహించనున్న నీటి సంరక్షణకు కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం
- నీటి సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేసిన సీఎం
- నీటి సంరక్షణ కోసం వంద రోజుల కార్యాచరణ
- ఈ నెల 6 నుంచి జులై 14వ తేదీ వరకు నీటి సంరక్షణకు యాక్షన్ ప్లాన్
- సాగునీటి సంఘాల సభ్యులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు



**(అంకుశం, అమరావతి, ఏప్రిల్ 5):**

నీటి సంరక్షణ కోసం వంద రోజుల కార్యాచరణను సీఎం చంద్రబాబు వెల్లడించారు. నీటి భద్రత–సాగునీటి సంఘాల బాధ్యత పేరుతో నీటి సంరక్షణ కార్యక్రమం సందర్భంగా రాష్ట్రంలోని సాగునీటి సంఘాల సభ్యులతో ఆదివారం సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి సంరక్షణ–జలవనరుల పరిరక్షణ అంశాలే అజెండాగా 100 రోజుల కార్యాచరణను సీఎం ప్రకటించారు. ఏప్రిల్ 6 నుంచి జులై 14వ తేదీ వరకు నీటి సంరక్షణకు యాక్షన్ ప్లాన్. సాగునీటి సంఘాల కేంద్రీకతంగా యాక్షన్ ప్లాన్ అమలు చేసేలా ప్రణాళికలు. రాష్ట్రంలోని 60 వేల మంది సాగునీటి సంఘాల సభ్యులకు కీలక బాధ్యతల అప్పగింత. ఇరిగేషన్, అటవీ, పంచాయతీ రాజ్, వ్యవసాయ, పశు సంవర్థక శాఖల సమన్వయంతో నీటి భద్రత––సాగునీటి సంఘాల బాధ్యత - మిగతా2లో

# ఈ ప్రాజెక్టు ఓ గొప్ప అవకాశం

- హైకోర్టు జోన్–2 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన
- ప్రభుత్వానికి సీజేఐ అభినందనలు



**హైదరాబాద్**

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ వద్ద కొత్తగా నిర్మిస్తున్న హైకోర్టు రెండో జోన్ భవన నిర్మాణ పనులకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన చేశారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నా రు. శంకుస్థాపన చేసే ప్రదేశానికి చేరుకున్న జస్టిస్? సూర్య కాంత్‌కు రేవంత్ రెడ్డి సహా న్యాయమూర్తులు, అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు సీజేఐ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. - మిగతా3లో

# బాబూ జగజ్జీవన్ రామ్.. ఆహార సంక్షోభం నుంచి దేశాన్ని గట్టెక్కించిన మహా వ్యక్తి

### ఆయన స్ఫూర్తితోనే ప్రభుత్వం నడుస్తోంది

### మాజీ ఉప ప్రధాని జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు వెల్లడి

**(అంకుశం, అమరావతి, ఏప్రిల్ 5):**



ఆహార సంక్షోభం నుంచి దేశాన్ని గట్టెక్కించిన మహోన్నత వ్యక్తి బాబూ జగజ్జీవన్ రామ్ అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకుని క్యాంపు కార్యాలయంలో ఆదివారం సీఎం చంద్రబాబు ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, నేతలు, కంచర్ల శ్రీకాంత్, ఉండవల్లి శ్రీదేవి, పిల్లిమాణిక్యాలరావు, బాలకోటయ్య తదితరులతో కలిసి బాబూ జగ్గజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. బాబూ జగజ్జీవన్ రామ్ స్ఫూర్తితోనే ప్రభుత్వం నడుస్తోందని.. ఎస్సీల్లోని అన్ని కులాలకూ సమాన అవకాశాలు దక్కాలనే వర్గీకరణ చేశాం. ఈ సందర్భంగా జగజ్జీవన్ రామ్ అందించిన సేవల్ని కొనియాడారు. దేశంలో వ్యవసాయాన్ని ఆధునీకరించారు. పారిశ్రామిక వివాదాల చట్టం, కనీస వేతనాలు, ప్రావిడెంట్ ఫండ్ లాంటి ఎన్నో సంస్కరణలు అమలు చేసిన మహనీయుడని పేర్కొన్నారు. దళిత వర్గాలకు న్యాయం జరగాలన్నదే టీడీపీ విధానం, ఎస్సీల అభ్యున్నతి కోసం పనిచేసిన పార్టీ టీడీపీనే. ఉమ్మడి ఏపీలో జగజ్జీవన్ రామ్ రాష్ట్ర మంతటా పర్యటించారు. ఎన్టీఆర్‌తో జగజ్జీవన్ రామ్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహాన్ని దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసి ఆయనకు నివాళి అర్పించాం. ఎస్సీ వర్గీకరణతో అన్ని సామాజిక వర్గాలకూ న్యాయం చేశాం. ఎస్సీల్లోని అన్ని కులాలకూ సమ న్యాయం జరగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. దళితుల సాధికారిత కోసమే ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందన్న ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

# ఆంధ్ర ప్రీమియర్ లీగ్ జూన్ లో నిర్వహిస్తాం

-మొదటిపేజీ తరువాయి

తరహాలోని ఈ సీజన్ కి కూడా గవర్నింగ్ కౌన్సిల్ ను ఆదివారం విజయవాడలోని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన స్పెషల్ జనరల్ మీటింగ్ (ఎస్ జి ఎం) లో ఎన్నుకున్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ పరిధిలో ఉన్న ఓటింగ్ క్లబ్స్, డిస్ట్రిక్ట్స్ క్రికెట్ అసోసియేషన్ ల ప్రతినిధులు గవర్నింగ్ కౌన్సిల్ ఎన్నికలలో పాల్గొని తమ ఓటు హక్కు వినియోగించుకుని ఇద్దరు సభ్యులను ఎన్నుకున్నారు. విజయనగరం జిల్లా క్రికెట్ అసోసియేషన్ నుంచి రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు, కర్నూలు బ్లూస్ క్రికెట్ క్లబ్ నుంచి ఎం సురేంద్ర వర్మ లు సభ్యులుగా 2026- 27 ఏపీఎల్ సీజన్ నిర్వహణ నిమిత్తం ఎన్నికయ్యారు. అనంతరం ఏ సి ఏ ప్రతినిధుల సమావేశం జరగగా ఆంధ్ర ప్రీమియర్ లీగ్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ గా సుజయ్ కృష్ణ రంగారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సభ్యులుగా ఎం సురేంద్ర వర్మ, సానా సతీష్ బాబు, డి శ్రీనివాస్, ఆర్ శ్యామ్, వైయస్ రంగనాథ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .

ఎన్నికల అధికారిగా నిమ్మగడ్డ రమేష్ కుమార్ వ్యవహరించగా, ఎన్నికల నిర్వహణ, అనంతరం జరిగిన సమావేశంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు , విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ కార్యదర్శి సానా సతీష్ బాబు , ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, జాయింట్ సెక్రెటరీ విజయ్ కుమార్ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు ఆస్కార్ వినోద్ కుమార్ విష్ణు తేజ ఏసీఏ కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్కు అనుబంధంగా ఉన్న అన్ని జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు క్లబ్ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు సమావేశ అనంతరం ఆంధ్రలో క్రికెట్ అభివృద్ధిపై అన్ని జిల్లాల ప్రతినిధులతో రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు ప్రత్యేకంగా మాట్లాడారు వివిధ అంశాలపై చర్చించారు




# కేరళ ఎన్నికలపై యుద్ధ ప్రభావం

ఏప్రిల్ 9న ఒకే విడతలో జరగనున్న కేరళ అసెంబ్లీ ఎన్నికలపై పశ్చిమాసియా యుద్ధం తీవ్ర ప్రభావం చూపుతోంది. కేరళ ఆర్థిక వ్యవస్థకు 'గల్ఫ్ దేశాలే' ప్రాణాధారం. కానీ ఇప్పుడు అక్కడ నెలకొన్న యుద్ధ వాతావరణం కేవలం ఆర్థిక వ్యవస్థనే కాదు, కేరళ ఎన్నికల ఫలితాలను సైతం శాసించేలా కనిపిస్తోంది. ఓట్లు వేసేందుకు స్వదేశానికి వచ్చే ప్రవాస భారతీయుల సంఖ్య భారీగా పడిపోతుండటంతో నువ్వా నేనా అన్నట్లు అనేక నియోజకవర్గాల్లో పోటీ నెలకొంది. కాగా, ఈ ఎన్నికల్లో ఎలాగైనా సరే అధికారం నిలబెట్టుకోవడానికి ఎల్‌డీఎఫ్ విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. అలాగే కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ సైతం గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తోంది. మరోవైపు, బీజేపీ కూడా ఈ సారి ఎన్నికల్లో విజయం సాధించాలని శాయశక్తులా పోరాడుతోంది.? మరి ఈ పరిస్థితుల్లో గల్ఫ్ యుద్ధం కేరళ ఎన్నికల ముఖచిత్రాన్ని ఎలా మార్చేస్తుందో ఈ కథనంలో చూద్దాం.




### గల్ఫ్ దేశాల నుంచి దాదాపు 50 వేల మంది!

సాధారణంగా కేరళ ఎన్నికలు వస్తున్నాయంటే చాలు గల్ఫ్ దేశాల నుంచి దాదాపు 50 వేల మందికి పైగా ప్రవాస భారతీయులు ప్రత్యేక విమానాల్లో వచ్చి మరీ తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు. కానీ ఈ ఎన్నికల్లో ఆ సంఖ్య అనూహ్యంగా 5,000 కంటే దిగువకు పడిపోతుందని అంచనా. యుద్ధం కారణంగా ఆకాశాన్నంటిన విమాన ఛార్జీలు, గగనతల ఆంక్షలతో విమాన సర్వీసుల రద్దు, గల్ఫ్ దేశాల్లో తలెత్తిన సెలవుల సంక్షోభం దీనికి ప్రధాన కారణాలు. యుద్ధ భయంతో దుబాయ్, దోహా తదితర ప్రాంతాల్లోని కంపెనీలు తమ ఉద్యోగుల సెలవులను కేవలం 10-12 రోజులకు కుదించాయి. దీంతో ఒక్క ఓటు కోసం వేలకు వేలు ఖర్చుపెట్టుకుని కేరళ రావడం ప్రవాసులకు ఆర్థికంగా పెను భారంగా మారింది. ఏకంగా 2.4 లక్షల మంది ఓవర్సీస్ ఓటర్లు నమోదు చేసుకున్నప్పటికీ ఈసారి పోలింగ్ బూత్‌లకు వచ్చేవారి సంఖ్య రికార్డు స్థాయిలో పడిపోనుంది. కేరళ రాజకీయాల్లో కేవలం వందల ఓట్ల తేడాతోనే అభ్యర్థుల తలరాతలు మారుతుంటాయి. ప్రవాస ఓటర్ల రాక తగ్గడం స్వింగ్ సీట్లలో భారీ ప్రభావం చూపనుంది. ముఖ్యంగా వడకర, నాదాపురం, పొన్నాని, చావక్కాడ్ లాంటి నియోజకవర్గాల్లో ప్రవాస ఓటర్ల ప్రభావం అత్యధికం. గతంలో ముస్లిం లీగ్ , యూడీఎఫ్? అనుబంధ సంస్థలు ఫ్లైట్స్ బుక్ చేసి మరీ ఓటర్లను రప్పించేవి. కానీ ఇప్పుడు ఈ ఓటర్లు గల్ఫ్‌కే పరిమితం కావడం యూడీఎఫ్?నకు గట్టి ఎదురుదెబ్బగా మారే అవకాశముంది. ఇదే అదనుగా ఆయా స్థానాల్లో పట్టు సాధించాలని ఎల్‌డీఎఫ్, ఎన్‌డీఏ కూటములు వ్యూహాలు రచిస్తున్నాయి.

ఓటింగ్‌తో పాటు, గల్ఫ్ ఆర్థిక సంక్షోభం ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో ప్రధాన అస్త్రంగా మారింది. గల్ఫ్‌లో పనిచేస్తున్న కేరళ వాసులు ఏటా 2.16 లక్షల కోట్ల రూపాయలను తమ స్వరాష్ట్రానికి పంపిస్తుంటారు. కానీ యుద్ధం కారణంగా ఈ ఏడాది అందులో 20 శాతం కోత పడనుందని అంచనా. కొంత మంది ఉద్యోగాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉంది.

### గల్ఫ్ దేశాల నుంచి వచ్చే ప్రవాసులకు తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే

రక్షణ కవచం అని అధికార ఎల్?డీఎఫ్? ప్రచారం చేస్తోంది. స్థానికంగా ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, గల్ఫ్ పై అతిగా ఆధారపడటం వల్లే ఈ దుస్థితి వచ్చిందని విపక్ష యూడీఎఫ్? విమర్శిస్తోంది. గల్ఫ్?లో ఉన్న భారతీయులను రక్షించే సత్తా కేంద్ర ప్రభుత్వానికే ఉందని ఎన్‌డీఏ ప్రచారం చేస్తూ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది. ప్రవాసులు రాలేని పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో కేరళ రాజకీయాల్లో సరికొత్త ట్రెండ్ మొదలైంది. అదే "వాట్సాప్ ఓటు". గల్ఫ్‌లో ఉండే ఒక్కో వ్యక్తి తన కుటుంబంలో కనీసం 4 నుంచి 8 ఓట్లను ప్రభావితం చేయగలడని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. దీంతో పార్టీలు ఇప్పుడు విమాన టికెట్లకు బదులు డిజిటల్ ప్రచారంపై దృష్టి పెట్టాయి. దుబాయ్ నుంచి చేసే ఒక్క వీడియో కాల్, స్థానికంగా జరిగే పది సభల కంటే ఎక్కువ ప్రభావం చూపుతుందని పార్టీలు నమ్ముతున్నాయి. ఓటర్లు భౌతికంగా గల్ఫ్ లోనే ఆగిపోయినా వారి నిర్ణయాలు మాత్రం స్మార్ట్‌ఫోన్ల ద్వారా కేరళ రాజకీయాలను శాసిస్తున్నాయి. "మిడిల్ ఈస్ట్" ఎఫెక్ట్‌ను దాటుకుని ఏప్రిల్ 9న ఏ పార్టీ విజయం సాధిస్తుందో వేచి చూడాలి.

# రళలో ఎన్‌డీఏ ప్రభుత్వ ఏర్పాటుకు సమయం ఆసన్నమైంది

కేరళలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రచారం ఊపందుకుంది. ఈ అసెంబ్లీ ఎన్నికలు కేవలం ప్రభుత్వాన్ని మార్చడానికి మాత్రమే కాదని, రాష్ట్ర భవిష్యత్తును మెరుగుపరచడానికేనని కేంద్ర హోంమంత్రి అమిత్? షా వ్యాఖ్యానించారు. 2014 లోక్?సభ ఎన్నికల తర్వాత కేరళలో ఎన్?డీఏ ఓట్లు పెరిగాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇది అనువైన సమయమని పేర్కొన్నారు. అయితే, కేరళలో ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలు తమకు మద్దతు అవసరమని షా నొక్కి చెప్పారు. ఎర్నాకుళం జిల్లా కున్నతునాడు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న షా, ఈ మేరకు వ్యాఖ్యానించారు. "ఈ ఎన్నికలు కేవలం ఎల్‌డీఎఫ్ ప్రభుత్వాన్ని తొలగించి ఎన్?డీఏ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడం కోసమే కాదు. ఇవి కేరళ భవిష్యత్తు కోసం జరుగుతున్న ఎన్నికలు. భారతదేశంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించిన మొట్టమొదటి రాష్ట్రం కేరళే. ఇక్కడి యువత ఎంతో ప్రతిభావంతులు, తెలివైనవారు, కానీ వారికి సరైన ఉద్యోగాలు లేవు. ఫలితంగా వారు ఉద్యోగాల కోసం ఇతర గల్ఫ్ దేశాలకు వెళ్తున్నారు. అయితే, ఇకపై అలాంటి అవసరం లేకుండా ఇక్కడే వారికి ఉద్యోగాలు లభించేలా ఒక గొప్ప కేరళను నిర్మించాలని మేము ఆశిస్తున్నాం. ప్రపంచం నలుమూలలా కమ్యూనిస్టు పార్టీ కనుమరుగైపోతోంది. అలాగే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కూడా అంతరించిపోతోంది. నేడు, ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో యావత్తు దేశం ముందుకు సాగుతోంది. 2014 లోక్‌సభ ఎన్నికల్లో, కేరళ నుంచి వచ్చిన ఓట్లలో 14 శాతం ఎన్?డీఏ కూటమికి దక్కాయి. కాబట్టి ఎన్?డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన సమయం ఆసన్నమైంది."



### ఆ మార్క్సిస్ట్ నాయకుడు పేర్లు మార్చే స్టార్టప్‌ను ప్రారంభించారు!

మరోవైపు ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై అమిత్ షా తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆ మార్క్సిస్ట్ నాయకుడు పేర్లు మార్చే స్టార్టప్‌ను ప్రారంభించారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కేంద్ర నిధులతో చేపట్టిన అన్ని ప్రాజెక్టుల పేర్లు మార్చి, వాటి ఘనతను తన ఖాతాలో వేసుకుంటున్నారని ఆరోపించారు. "ప్రధాని మోదీ ప్రతి పేద వ్యక్తికీ 5 కిలోల బియ్యాన్ని అందిస్తున్నారు. అలాగే, జాతీయ రహదారి 66 నిర్మాణానికి అయ్యే ఖర్చులో 100 శాతాన్ని మోదీనే భరిస్తున్నారు. కానీ ముఖ్యమంత్రి విజయన్ భారీ పోస్టర్లు దర్శనమిస్తున్నాయి. అదేవిధంగా, జాతీయ ఆరోగ్య మిషన్ కోసం ప్రధానమంత్రి మోదీ రూ. 600 కోట్లు పంపిస్తున్నారు, కానీ అక్కడ ఫొటోలు పెట్టుకోవడానికి స్థలం లేదన్న సాకుతో దాన్ని మూసివేశారు. నిన్న రాహుల్ గాంధీ వచ్చి పెట్రోల్ ధరలు పెరిగాయని అన్నారు. కానీ అది కేరళలో కాదు, పాకిస్తాన్‌లో" అని షా వ్యాఖ్యానించారు.

### 'భారత్ మాతను అత్యున్నత పీఠంపై నిలపడానికే మేం రాజకీయాల్లో ఉన్నాం'

మరోవైపు, తిరువనంతపురం బహిరంగ సభలోనూ అమిత్ షా మాట్లాడారు. ఈ సారి కేరళలో తమ ప్రభుత్వాన్నే ఏర్పాటు చేయబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కేరళలో ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ ఎవరు కూడా ప్రజలకు మంచి చేయలేదని, వారంతా అవినీతికి పాల్పడ్డారని షా ఆరోపించారు. కానీ, తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, శబరిమల ఆలయ బంగారు కేసులో నిందితులను జైలులో పెడతామని హామీ ఇచ్చారు. భారత్ మాతను అత్యున్నత పీఠంపై నిలపడానికే తాము రాజకీయాల్లో ఉన్నామని షా పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, 140 అసెంబ్లీ స్థానాలకు గానూ కేరళలో ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుంది. అలాగే మే 4న ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుంది. ప్రస్తుత అసెంబ్లీ పదవీకాలం మే 23తో ముగియనుంది. కాగా, కేరళలో అధికారంలో ఉన్న సీపీఐ(ఎం) నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని, కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) చూస్తోంది. మరోవైపు, రాష్ట్రంలో దాదాపు దశాబ్ద కాలంగా ఎల్‌డీఎఫ్ అధికారంలో ఉంది.

## రేపు తాడిపత్రికి సీఎం చంద్రబాబు



-మొదటిపేజీ తరువాయి

కార్యక్రమం చేపట్టాలని సీఎం ఆదేశం. రేపు తాడిపత్రి నియోజకవర్గం యాడికిలో జరిగే కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం చంద్రబాబు. నీటి సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేసిన సీఎం. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. నీటిభద్రత--సాగునీటి సంఘాల బాధ్యత పేరుతో 100 రోజుల కార్యాచరణ... సోమవారం నుంచి జులై వరకు సాగుతుంది. నీటి భద్రత అనేది ప్రభుత్వం బాధ్యతే కాదు.. ప్రజల భాగస్వామ్యమూ ఉండాలి. దీనికి సాగునీటి సంఘాలు బాధ్యత తీసుకోవాలి. ప్రతి చుక్కను ఒడిసి పట్టుకోవాలి... ప్రతి బొట్టును సంరక్షించుకోవాలి... భూగర్భ జలాలను పెంచాలి. ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 15 తేదీ వరకు పనుల గుర్తింపు కార్యక్రమం చేపట్టాలి. ఏప్రిల్ 16 నుంచి 20వ తేదీ వరకు గుర్తించిన పనులకు పరిపాలనా అనుమతులు ఇవ్వాలి. ఏప్రిల్ 21 నుంచి జూలై 9వ తేదీ వరకు పనులను చేపట్టాలి. జూలై 10 నుంచి 14 జూలై పూర్తి చేసిన పనులకు సంబంధించిన నివేదికలను సమర్పించాలి. 100 రోజుల్లో ఈ పనులు చేపట్టాలి.. ఆ తర్వాత వర్షాలు పడతాయి. భూగర్భజలాలనూ సంరక్షించుకోవాలి. నీటి భద్రత చేపట్టాలి. రిజర్వాయర్లల్లో నిండుగా నీళ్లున్నాయి... గతానికంటే భూగర్భజలాలు పెరిగాయి. వాటర్ సెక్యూర్టీ ఇవ్వగలిగితే.. మిగిలిన రంగాల్లో అభివద్ధి ఆటోమేటిగ్గా జరుగుతుంది. తాగు, సాగు, పారిశ్రామిక అవసరాలకు నీళ్లు అందించేలా ప్రణాళికలు సిద్దం చేసుకోవాలి. వేసవికి ముందు 6 మీటర్లు, వర్ష కాలం తర్వాత 3 మీటర్ల లోతున భూగర్భ జలాలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలి. నీటిని నిల్వ చేయాలి.. పొదుపు చేయాలి.. మైక్రో ఇరిగేషన్ అమలు చేయాలి.. ప్రతి చుక్కను సమర్థంగా వినియోగించుకోవాలి. ప్రస్తుతం రాష్ట్రంలో 8.7 మీటర్ల లోతున భూగర్భ జలాలు ఉన్నాయి. కనీసం 1.5 మీటర్ల మేర గ్రౌండ్ వాటర్ పెంచాలి. జలధార అని పేరు పెట్టి అన్నమయ్య జిల్లా నీటి భద్రత, సంరక్షణ చర్యలను అద్భుతంగా చేపట్టింది. భూగర్భ జలాలను పెద్ద ఎత్తున పెంచారు. స్థానికంగా ఉన్న జలవనరులను వినియోగించుకున్నారు. అన్ని చెరువులను నింపారు... భూగర్భ జలాలు పెంచారు. అన్నమయ్య జిల్లా స్ఫూర్తితో రాష్ట్ర వ్యాప్తంగా నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలి. ఫీడర్ ఛానెళ్లను క్లియర్ చేయాలి.. పూడిక తీత పనులు చేపట్టాలి. గుర్రపు డెక్క తొలగించాలి... చెరువులు, కాల్వలను క్లియర్ చేయాలి. మైక్రో ఇరిగేషన్ పెంచాలి.. వధాగా నీరు పోకుండా చూడాలి. 100 రోజుల్లో మిషన్ అప్రోచ్ తో పని చేయాలి... మన భవిష్యత్ మన చేతుల్లోనే ఉంది. పెండింగ్ ప్రాజెక్టులను ప్రాధాన్యతల వారీగా చేపడుతున్నాం. హంద్రీ--నీవా, గాలేరు--నగరి, తెలుగు గంగ వంటి ప్రాజెక్టులను ఎన్టీఆర్ హయాంలో చేపట్టాం. ఇప్పుడు పోలవరం సహా వివిధ ప్రాజెక్టులను పూర్తి చేస్తూ నదీ జలాలను సద్వినియోగం చేసుకుంటున్నాం. ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వాలనే సంకల్పంతో పని చేస్తున్నాం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

### ఎన్నికల తర్వాత

## బంగాల్ నుంచి భయం పారిపోతుంది

బంగాల్‌లో ఈసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత బంగాల్ నుంచి భయం పారిపోతుందన్నారు. కూచ్ బెహార్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ప్రధాని మోదీ, టీఎంసీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో ఇతర ప్రాంతాల వారికి ఉపాధి కల్పించిన బంగాల్‌ను టీఎంసీ సర్కార్ వలసలకు కేంద్రంగా మార్చిందని దుయ్యబట్టారు. బంగాల్‌లో శాంతిభద్రతలకు అంతిమ యాత్ర నిర్వహించేందుకు టీఎంసీ కంకణం కట్టుకుందని ప్రధాని విమర్శించారు. ఈ ఎన్నికలు అధికార పక్షం వ్యాపింపజేస్తున్న భయం, బీజేపీ కల్పిస్తున్న భరోసా మధ్య పోరుగా ప్రధాని మోదీ అభివర్ణించారు. టీఎంసీ బుజ్జగింపు రాజకీయాల కారణంగా గ్రేట్ బంగాల్ తన గుర్తింపు కోల్పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. చొరబాటుదారులను రక్షించేందుకు ా.×.=., జ.ూా.ూా.ను టీఎంసీ అడ్డుకుంటోందని ఆరోపించారు. బంగాల్ సరిహద్దు ప్రాంతాల్లో జనాభా మార్పు ప్రమాదకరంగా ఉన్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఎన్నికల తర్వాత టీఎంసీ పాపాల లెక్క తేల్చటమే కాకుండా బాధ్యులైన వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. ఎన్నికల సంఘంపై తనకు పూర్తి నమ్మకం ఉందని, ఎన్నికలు భయం లేకుండా స్వేచ్ఛగా, న్యాయంగా జరుగుతాయని ప్రధాని మోదీ తెలిపారు.

"పోలింగ్ రోజు టీఎంసీ గూండాలు మిమ్మల్ని(ప్రజలను) ఎంత బెదిరించినా కూడా చట్టంపై నమ్మకం ఉంచాలి. ఈ ఎన్నికల్లో బంగాల్ నుంచి భయం పారిపోతుంది. బీజేపీ మహావిజయంతో భరోసా పెరుగుతుంది. నేను మీకు హామీ ఇస్తున్నాను. ఈసారి ఎన్నికల తర్వాత వారి (టీఎంసీ)పాపాల లెక్క పూర్తిగా తేలుస్తాం. వెతికి వెతికి మరీ లెక్కిస్తాం. మే 4వ తేదీ తర్వాత చట్టం తనపని తాను చేస్తుంది. ఎంత పెద్ద గూండా అయినా సరే ఈసారి శిక్ష తప్పదు. ఒకవైపు తృణమూల్ కాంగ్రెస్ పట్ల భయం ఉంటే, మరోవైపు బీజేపీ పట్ల మీకు నమ్మకం ఉంది. ఒకవైపు తృణమూల్ కాంగ్రెస్ వారి కమీషన్ల దందా, అవినీతి పట్ల భయం ఉంటే, మరోవైపు అభివృద్ధిని వేగవంతం చేయగల బీజేపీ పట్ల నమ్మకం ఉంది. ఒకవైపు చొరబాటుదారుల బెడద పట్ల భయం ఉంటే, మరోవైపు రాష్ట్రం నుంచి చొరబాటుదారులను తరిమికొట్టగల బీజేపీ పట్ల నమ్మకం ఉంది." ఈ క్రమంలోనే 2029 లోక్‌సభ ఎన్నికల నుంచి 'మహిళా రిజర్వేషన్ల చట్టం'ను అమలు చేసేందుకు అవసరమైన బిల్లులను ఆమోదం కోసం ప్రభుత్వం పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తుందని గుర్తు చేశారు. "ఇప్పటివరకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మన సోదరీమణులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించింది. మేము 3 కోట్ల మంది సోదరీమణులను 'లఖ్‌పతి దీదీ' లుగా మార్చాము. ఈ క్రమంలోనే దేశం కోసం తీసుకునే నిర్ణయాల్లో మహిళల పాత్ర మరింత పెరగడం అత్యంత అవసరం. అందుకే లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించేలా మా ప్రభుత్వం ఒక చట్టాన్ని రూపొందించింది. 2029 లోక్‌సభ ఎన్నికల నుంచే బంగాల్‌తో సహా దేశవ్యాప్తంగా ఉన్న సోదరీమణులందరూ ఈ రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేలా చేయడానికి ప్రస్తుతం కృషి చేస్తున్నాం. అందుకే ఏప్రిల్ 16- 18 తేదీల్లో పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశాం. మన తల్లులు, సోదరీమణులకు దక్కాల్సిన ఈ హక్కు గత 40 ఏళ్లుగా పెండింగ్‌లో ఉంది. దీనిపై ఇకపై ఎటువంటి జాప్యం చేయడం సముచితం కాదు. కూచ్ బెహార్ వేదికగా దేశంలోని అన్ని రాష్ట్రాలకు నేను మరోసారి భరోసా ఇస్తున్నాను. జనాభా నియంత్రణలో ఉత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాలు, సీట్ల కేటాయింపు విషయంలో ఎటువంటి నష్టాన్ని ఎదుర్కోవు. అందరూ లబ్ధి పొందుతారు. అన్ని రాష్ట్రాల భాగస్వామ్యం, ప్రతి ఒక్కరి హక్కులు సురక్షితంగా ఉంటాయి. మహిళల కోసం అదనపు సీట్లను పెంచడం ద్వారా రాష్ట్రాలు భారీ ప్రయోజనాలను పొందేలా చూడాలనే విషయాన్ని పార్లమెంటులో బలంగా ముద్ర వేయాలని మేము కోరుకుంటున్నాం." అని ప్రధాని మోదీ అన్నారు.

## కాంగ్రెస్‌కు 'బబ్బర్ షేర్' ప్రచారం

లఅసోంను ఏకం చేయటానికి సంగీతకారుడు జుబీన్ గార్గ్ తన జీవితమంతా కృషి చేశారని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అన్నారు. ఆయన ఎప్పుడు కూడా ఎవరితో దురుసుగా ప్రవర్తించలేదన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతం కూడా ద్వేషానికి వ్యతిరేకంగా ప్రేమను పంచటమే అని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల తరఫున బిశ్వనాథ్ జిల్లాలో ప్రచారం చేసిన రాహుల్, బీజేపీ, అసోం సీఎం హిమంత బిశ్వశర్మపై విమర్శలు చేశారు. దేశంలో అత్యంత అవినీతిపరుడైన సీఎం హిమంత బిశ్వశర్మపై తమ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత చర్యలు తీసుకుంటుందని రాహుల్ హామీ ఇచ్చారు. అసోం సీఎం హిమంత బిశ్వశర్మ క్షమాపణలు కోరినా, ఆయన్ను వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. "అసోంకు చెందిన దివంగత గాయకుడు జుబిన్ గర్గ్ రాష్ట్ర ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు తన జీవితాంతం కృషి చేశారు. ఆయన ఎవరితోనూ దురుసుగా ప్రవర్తించలేదు. మా పార్టీ భావజాలం కూడా అలాంటిదే. ద్వేషానికి వ్యతిరేకంగా ప్రేమను

# బాబు జగ్జీవన్ రామ్ జీవితం, యువతకు స్ఫూర్తిదాయకం:





– రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్

**అంకుశం న్యూస్ అనంతపురము, ఏప్రిల్ 05:** భారతదేశ మాజీ ప్రధాని, సమతావాది డా.బాబు జగ్జీవన్ రామ్ గారి 119వ జయంతి వేడుకల సందర్భంగా ఆదివారం ఉదయం అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్, చర్చి ఎదురుగా ఉన్న డా. బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి గౌరవ రాష్ట్ర ఆర్థిక ఁ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీ నారాయణ, అనంతపురము అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ లతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

– ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న డా.బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా మనం అందరం గుర్తు చేసుకోవాల్సింది ఆయన సేవలతో పాటు ఆయన ఇచ్చినటువంటి స్ఫూర్తిని, స్వాతంత్రానికి పూర్వమే ఆ రోజు ఉన్నటువంటి పరిస్థితుల్లో వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేయడం, సమానత్వం కోసం పోరాటం చేయడం, తదనంతరం జాతీయోద్యమంలో పాల్గొనడం, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనడం, ఆ తర్వాత ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ లో చేరడం, మధ్యలో బనారస్ హిందూ యూనివర్సిటీలో చదవడం ఒక చరిత్రాత్మకం అని అన్నారు.

– అంతకు మునుపు ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప, మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్లా పల్లవి తదితర నాయకులు, సంఘాల వారు డా. బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.

– ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి కుష్బూ కొఠారి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు అనధికారులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సమాజంలో అందరిలో సమానత్వం ఉంటేనే సమాజంలో సమానత్వం”

-- టీటీడీ సివిఎస్వో కె.వి. మురళీకృష్ణ




**అంకుశం న్యూస్ తిరుపతి ఏప్రిల్ 5:** మానవ సమాజంలో తరతమ భేదాలు లేకుండా అందరిలో సమానత్వం ఉంటేనే సమాజంలో నిజమైన సమానత్వం సాధ్యమవుతుందని టీటీడీ సివిఎస్వో కె.వి. మురళీకృష్ణ తెలిపారు. గొప్ప మానవతావాది డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో కార్యక్రమం నిర్వహించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో వివక్ష తొలగాలంటే ప్రతి ఒక్కరి ఆలోచనలో మార్పు రావాలన్నారు. కేంద్ర వ్యవసాయ మంత్రిగా పనిచేసిన డా. జగ్జీవన్ రామ్ దేశంలో హరిత విప్లవానికి తోడ్పడి వ్యవసాయ రంగానికి విశేష సేవలు అందించారని చెప్పారు.

చిన్ననాటి నుంచే ధార్మిక విలువలు అలవరుచుకుని, అంటరానితన నిర్మూలనకు కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. ప్రతి ఒక్కరిలోనూ ప్రతిభ ఉంటుందని, అది కులం లేదా ఆర్థిక స్థితిపై ఆధారపడదని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న అదనపు జిల్లా న్యాయమూర్తి టి. రామచంద్రుడు మాట్లాడుతూ, బీహార్ భూకంప సమయంలో యువతను సమీకరించి సహాయక చర్యలు చేపట్టడం ఆయన నాయకత్వానికి నిదర్శనమన్నారు.

విజయవాడకు చెందిన చందు మాట్లాడుతూ, దళితుల హక్కుల కోసం డా. జగ్జీవన్ రామ్ చేసిన కృషి విశేషమన్నారు. మహిళల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. నెల్లూరుకు చెందిన శ్రీమతి చారులత మాట్లాడుతూ, ఆయన 52 ఏళ్ల రాజకీయ జీవితంలో అందరికీ సమానంగా సేవలందించిన నాయకుడు అని తెలిపారు. సందర్భంగా డా. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, విశేష సేవలందించిన 56 మంది ఉద్యోగులను సత్కరించారు.

వ్యాసరచన, క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.

టీటీడీ సంక్షేమ విభాగం డిప్యూటీ ఈవో ఆనంద రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి

– ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన అనంతపురం జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు





**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 5 :**అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనలో ప్రతి ఒక్క తెలుగుదేశం నాయకుడు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి అనంతపురం జిల్లా పర్యటన సందర్భంగా యాడికి మండలం వేములపాడు గ్రామంలో కస్తూరిబా పాఠశాల నందు ఏర్పాటుచేసిన హెలి ప్యాడ్ ఏర్పాట్లను అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు సత్యసాయి జిల్లా అధ్యక్షుడు, ఎంఎస్ రాజు , అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గారు, టిడిపి పార్టీ జోనల్ కోఆర్డినేటర్ కోవెలముడి నాని గారు పరిశీలించారు. యాడికి గ్రామ మార్కెట్ యార్డ్ నందు నిర్వహించే ప్రజా వేదిక సభ ఏర్పాట్లను నాయకులతో కలిసి పూల నాగరాజు పర్యవేక్షించారు. వేములపాడు గ్రామం వద్ద పెండేకల్లు రిజర్వాయర్ వద్ద ఏర్పాట్లను, అనంతరం నిర్వహించిన కార్యకర్తల సమావేశ పనులు కుల నాగరాజు పరిశీలించారు.అనంతరం తాడిపత్రి పట్టణంలోని ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి గారితోను మరియు మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి గారితో వారి నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిసి రేపటి ఏర్పాట్లపై పూల నాగరాజు గారు సమీక్షించారు. ఈ సందర్భంగా పూల నాగరాజు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో జరిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి పర్యటనను విజయవంతం చేయాలని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు పూల నాగరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి గారితో పాటు ఏపి కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ అనంతపురం ఉమ్మడి జిల్లా ూణజజ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవ్ రెడ్డి అనంతపురం అర్బన్ బ్యాంకు చైర్మన్ జీా మురళి , మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ సీనియర్ నాయకులు రామలింగారెడ్డి రెడ్డి, రాయల్ మురళి , తదితరులు పాల్గొన్నారు.

# శబల భోజనాలకు అయిదు ఎకరాల భూమికి సహకారం అందిస్తా

– ప్రకృతి ఆధారంగా పండించిన పంటలతోనె భవిష్యత్తు

– గంటా శ్రీనివాసరావు, భీమునిపట్నం, శాసనసభ్యులు

**అంకుశం న్యూస్ విశాఖపట్నం ఏప్రిల్ 5:** శబల భోజనాలకు పూర్తి సహకారం అందిస్తాం అని భీమునిపట్నం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఉదయం సింహాచలం దేవస్థానానికి చెందిన గోశాల వద్ద సేవ్ సంస్థ విజయరామ్, సంకల్ప కళా గ్రామం వ్యవస్థాపకులు ఆకుల చలపతిరావు, తులసి నేచురల్స్ సత్యనారాయణ ల నేతృత్వంలో అయిదవ రోజు శబల భోజనాల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిరంతరం శబల భోజనాల నిర్వహణ కోసం విజయరామ్ అడిగిన అయిదు ఎకరాల భూమికి సహకారం అందిస్తా అని హామీ ఇచ్చారు. ప్రకృతి ఆధారంగా పండించిన పంటలతోనె భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుంది అన్నారు. పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ మాట్లాడుతూ ప్రకృతి ఆధారంగా పండించి పండించిన పంటలే తాను ఆహారం గా భుజించడం జరుగుతుంది అన్నారు. తాను పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మల్లిఖార్జునరావు జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమం ప్రారంభం చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు ప్లాస్టిక్, ప్లెక్సీలు లేకుండా నిర్వహించిన ఈ శబల భోజనాల పండుగ కన్నుల పండువగా ఉంది అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ ప్రకృతి ఆధారంగా జీవించే మనమంతా ప్రకృతి వనరుల పరిరక్షణ కోసం కృషి అన్నారు. శబల భోజనాలకు జాతీయ స్థాయిలో ప్రచారం, కృషి అవసరం అని, తనవంతు సహకారం అందిస్తామని చెప్పారు. సిపిఐ జాతీయ నాయకులు జెవి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ప్రకృతి వనరుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మన తినే ఆహారం ఆరోగ్యకరమైనది కావాలని కోరారు. ఇందుకు కృషి చేస్తున్న వారందరికీ ఆయన అభినందించారు. విజయరాం మాట్లాడుతూ ప్రతి నెలా 25 మంది గర్భవతులకు కులాకార్ బియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఆ బియ్యం సంకల్ప కళా గ్రామం ద్వారా అందజేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మల్లిఖార్జునరావు, విశాఖపట్నం జిల్లా అటవీ శాఖ అధికారి రవీంద్ర ధామా, కాకినాడ జిల్లా అటవీశాఖ అధికారి రామచంద్ర రావు, జి వీఎంసి అడిషనల్ కమిషనర్ నల్లనయ్య, వృక్ష మిత్ర అవార్డు గ్రహీత మందపాటి రామరాజు, దేవస్థానం ఇఓ జె. వెంకటరావు, తిరుపతి నుంచి వచ్చిన వంశీప్రియ, డాక్టర్ సుశీల మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు ఎం ఆర్ ఎన్ వర్మ, మేంగొమేన్ అప్పాజీ, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, కోకో అండ్ కేన్ రాజశేఖర్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం తదితరులు పాల్గొన్నారు

## విద్య ద్వారానే ప్రతి ఒక్కరి ఉన్నతి సాధ్యం

– విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్



**అంకుశం న్యూస్ విజయవాడ ఏప్రిల్ 5 :**పేద, మధ్యతరగతి వర్గాల విద్యార్థుల కోసం తక్కువ ఫీజులతో అంతర్జాతీయ స్థాయి విద్యను అందిస్తున్న విద్యాసేవా సంస్థ ఎస్. కె. పి. వి. వి. హిందూ హై స్కూల్స్ గ్రూప్ అని పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. హిందూ హై స్కూల్స్ కమిటీ ఆధ్వర్యంలో జక్కంపూడి, వైఎస్ఆర్ కాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన దోకుపర్తి ఉపేంద్ర హై స్కూల్ ను ఆదివారం ఎంపీ కేశినేని చిన్ని లాంఛనంగా ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో రాజధానిగా ఎదుగుతున్న అమరావతి ప్రాంతానికి ఈ స్కూల్ మణిహారంగా ఉంటుందన్నారు. ఆధునిక సమాజ అవసరాలకు తగినట్లుగా నైపుణ్యాల విద్యకు ప్రాధాన్యతనిస్తూనే విలువలు కలిగిన పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు హిందూ హైస్కూల్స్ కమిటీ చేస్తున్న సేవను ప్రశంసించారు.

క్వాంటం టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, రోబోటిక్స్ వంటి అధునాతన శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులకు నేర్పించడానికి స్కూలు చేసిన ఏర్పాట్లను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించి యాజమాన్యాన్ని అభినందించారు. రాష్ట్ర దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కె.నాగుల్ మీరా, డాక్టర్ సమరం తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ : దారపనేని



**కనిగిరి ఏప్రిల్ 5 అంకుశం న్యూస్:** స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా అమరావతిలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఆదివారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం నిరంతరం కృషిచేసిన మహనీయుడని, స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న గొప్ప యోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని, అణగారిన వర్గాల అభ్యున్నతికి, సమాన హక్కుల సాధనకు ఆయన ఎనలేని సేవలు అందించారని, సమాజంలో వెనుకబడిన వర్గాలకు విద్యా అవకాశాలు కల్పించి, సామాజిక న్యాయ సాధనకై ఆయన చేసిన పోరాటం ప్రస్తుత తరాలకు ఆదర్శమని , సమ సమాజ స్థాపనకు ఆయన చేసిన కృషిని ఆదర్శంగా తీసుకొని అందరూ ఆయన బాటలో నడవాలని దారపనేని పిలుపునిచ్చారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విద్యార్థి దశ నుంచే అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమించి ప్రజలలో చైతన్యం తీసుకొచ్చిన గొప్ప సామాజిక సంస్కర్త, సుదీర్ఘకాలం పార్లమెంటేరియన్ గా పనిచేసి చట్టసభల్లో తన సత్తా చూపిన బాబు జగ్జీవన్ రామ్ ఆఖరి క్షణం వరకు దళిత జాతి సమృద్ధన కోసం తపించారని దారపనేని పేర్కొన్నారు.

## చేనేత ప్రముఖుల అన్నదానం !



**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 5:** ధర్మవరం శివా నగర్ కు చెందిన చేనేత ప్రముఖులు చిప్పల భాస్కర్ జ్ఞాపకార్థం ఆదివారం ధర్మవరం మండలం గొట్లూరు అనాథ ఆశ్రమం లో చిప్పల కుటుంబ సభ్యులు అన్నదానం చేసారు. ఈ కార్యక్రమం లో చిప్పల రఘురామ్, చిప్పల గోపాల్, చిప్పల చక్రధర్ (బయి )చిప్పల భరత్, చిప్పల శ్యామ్ సాయి (బయి )తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా అనాథ ఆశ్రమం లో పండ్లు, స్వీట్లు పంచి పెట్టారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జగ్జీవన్రామ్

విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,



**అంకుశం న్యూస్ విజయనగరం ఏప్రిల్ 5:** విజయనగరం జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో దళిత వర్గాల ఆశాజ్యోతి శ్రీ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పట్టణంలోని మహిళా పోలీసు స్టేషనులో ఏప్రిల్ 5న ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎ.ఆర్.దామోదర్ ముఖ్య అతిథిగా హాజరై, శ్రీ డా౹౹ బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ – అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు శ్రీ బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. ముఖ్యంగా హరిత విప్లవం విజయవంతం కావడంలో బాబు జగ్జీవన్ రామ్ ముఖ్యపాత్ర పోషించి దేశాభివృద్ధికి కృషి చేశారన్నారు. కేంద్రంలో కమ్యునికేషన్, రవాణా, రైల్వే, రక్షణ, వ్యవసాయ మంత్రిగా వివిధ శాఖల్లో సమర్ధవంతంగా పని చేసి, దేశ ప్రగతికి బాటలు వేసారన్నారు. భారతదేశంకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశానికి తొలి కార్మిక మంత్రిగా ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చారని, భారతదేశ చరిత్రలో ఎక్కువ కాలం (28 సం౹౹లు) కేంద్రమంత్రిగా పని చేసి, ఉత్తమ పార్లమెంటేరియన్ గా చరిత్ర సృష్టించారన్నారు. ఆనాటి కాలంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న దళితుల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు డా౹౹ బాబూ జగ్జీవన్రామ్ అన్నారు. చిన్నతనం నుండి తనకు ఎదురైన అంటరానితనం, కుల వివక్ష, సామాజిక అసమానతలపై నిరసన గళం వినిపించారన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ, అణగారిన వర్గాల్లో సమానత్వం కోసం ఉద్యమించారన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ డిఎస్పీ ఈ.కోటిరెడ్డి, సిఐలు ఈ నర్సింహమూర్తి, ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, సిహెచ్. సూరి నాయుడు, ఆర్ ఐ పి. శ్రీనివాసరావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని, బాబూ జగజ్జీవన్రామ్ చిత్ర పటానికి పూలను సమసర్పించి నివాళులు అర్పించారు.

# అనంతనగరం లో తాగునీటి సమస్య పరిష్కారానికి అడుగులు





- కూడేరు మండలం ముద్దలాపురం వద్ద 16 ఎం.ఎల్.డి వాటర్ ప్లాంట్ ప్రారంభం
- మంత్రి పయ్యావుల, ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా చేతుల మీదుగా వాటర్ ప్లాంట్ ప్రారంభం

**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 5:** అనంతపురం నగరంలోని ప్రజలకు ఇక శాశ్వతంగా తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. నగర ప్రజల కోసం 16 ఎం.ఎల్.డి సామర్థ్యం ఉన్న నీటి శుద్ధి కేంద్రం అందుబాటులోకి వచ్చింది. కూడేరు మండలం ముద్దలాపురం వద్ద ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఈ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఆదివారం ఈ కార్యక్రమం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ 2017 లో ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో ఈ నీటి శుద్ధి కేంద్రం ప్రారంభమైందన్నారు. అయితే వైసిపి ఉన్న ఐదేళ్లలో ఒక అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. దీనివలన ప్రజలకు తాగునీటి సమస్య ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 20 నెలల్లో ఎంతో శ్రమించి ఈ నీటి శుద్ధి కేంద్రాన్ని పూర్తి చేసినట్లు చెప్పారు. మూడు నెలల పాటు ట్రయల్ రన్ నిర్వహించి.. అంతా సురక్షితం అన్న తర్వాత ప్రారంభోత్సవం చేసినట్లు చెప్పారు. ఇక నగరవాసులకి తాగునీటి సమస్య ఉండదన్నారు. సాగు, తాగునీటి విషయంలో ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో ముందుకు వెళ్తోందన్నారు. గత ఏడాది బడ్జెట్లో హంద్రీనీవా కోసం 3800 కోట్లు కేటాయించారన్నారు. కేవలం వంద రోజుల్లోనే హంద్రీనీవా కాలువ వెడల్పు చేసి కుప్పం వరకు నీరు తీసుకెళ్లారమన్నారు. ఈ ఏడాది కర్ణాటక సరిహద్దుల్లోని మడకశిర వరకు నీరు తీసుకెళ్తున్నట్లు చెప్పారు. 30 వేల కోట్లతో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్ గా మార్చబోతున్నట్లు దగ్గుపాటి వెల్లడించారు. మరోవైపు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ అనంతపురం నగర ప్రజల దాహార్తి తీర్చే విధంగా 16 ఎం.ఎల్.డి వాటర్ ప్లాంట్ పూర్తి చేయడంలో ఎమ్మెల్యే దగ్గుపాటి కృషిని ఆయన అభినందించారు. తమది మాటల ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వం అని అన్నారు. గత ప్రభుత్వంలో కేటాయింపులు మాత్రమే చూశారని.. పనులు ముందుకు జరగలేదన్నారు. తమ ప్రభుత్వం బడ్జెట్లో కేటాయించిన విధంగా పనులు చేస్తోందని వివరించారు. గత ఏడాది బడ్జెట్లో హంద్రీనీవా కాలువ వెడల్పు, లైనింగ్ కోసం 3800 కోట్ల రూపాయలు కేటాయించామన్నారు. ఒకే సీజన్లో రెండు పనులు పూర్తి చేశామన్నారు. ఈ ఏడాది కూడా మరో 2000 కోట్ల రూపాయలు కేటాయించినట్లు చెప్పారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మార్చేందుకు బడ్జెట్ల 30 వేల కోట్ల రూపాయలు కేటాయించమన్నారు. దీనిపై కేంద్రం కూడా సానుకూలంగా స్పందించిందన్నారు. ఓవైపు ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేస్తూనే.. ఇంకోవైపు తాగునీటి సమస్య కూడా తీర్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. మున్సిపాల్టీలో తాగునీటి సమస్య పరిష్కారానికి 700 కోట్ల రూపాయలు కేటాయించినట్లు చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజలు ఓట్లు వేసినందుకు అమరావతి, పోలవరం నిర్మాణం తో పాటు రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నట్లు తెలిపారు. వైసిపి తమతో డిబేట్ చేయడానికి ఎందులోనూ ముందుకు రాలేదన్నారు. ఎప్పటిలానే జిల్లా కోసం కూలీగా పని చేస్తానని పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనంతపురం నగరానికి నీటి అడ్డడి లేకుండా ముందస్తుగానే, అంటే వేసవి కాలం రాకముందే మంచి నీటి సమస్యను తీర్చడం కోసం 16 మీణ ప్రాజెక్టును ఈరోజు ఇక్కడ ప్రారంభించడం జరిగిందన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ గారు కూడా అనంతపురం అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారు. అనంతపురం జిల్లా భారతదేశంలోనే అత్యల్ప వర్షపాతం నమోదయ్యే రెండో జిల్లాగా గుర్తించబడింది కాబట్టి, ఇక్కడి సమస్యల పరిష్కారానికి వారు 700 కోట్ల రూపాయల నిధులను మున్సిపాలిటీల కోసం విడుదల చేశారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. అనంతపురం నగరాన్ని, జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అర్షదుల్లా, టిడిపి మీడియా కో ఆర్డినేటర్ దబ్బర కుమారస్వామి నాయుడు, మున్సిపల్ అధికారులు, పబ్లిక్ హెల్త్ అధికారులు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ 15వ స్నాతకోత్సవ వేడుకలు

- ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పాల్గొంటారు.
- వి.సి. సుదర్శన్ రావు వెల్లడి.



**అంకుశం న్యూస్ అనంతపురం, ఏప్రిల్ 5:** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోసోమవారం ఉదయం అనంతపురం జేఎన్టీయూ 15వ వార్షిక స్నాతకోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణం లో నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ హెచ్ .సుదర్శన్ రావు వెల్లడించారు. ఆదివారం ఉదయం జేఎన్టీయూ ఆర్యభట్ట ఆడిటోరియంలో జరిగిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో ఆయన పలు విషయాలను తెలిపారు. ముఖ్యంగా ఎన్టీఆర్ ఆడిటోరియంలో అత్యంత వైభవముగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నాతకోసవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు ఇప్పటికే విశ్వవిద్యాలయంత్రాంగం పూర్తి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవ రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ పాల్గొంటున్నారని తెలిపారు. అలాగే ఈ వేడుకల్లో ప్రముఖ విద్యా వేత్త డా. టెస్సీ థామస్ ఫార్మర్ డైరెక్టర్ జనరల్ (ఏరోనాటికల్ సిస్టం) డి ఆర్ డి ఓ మరియు చీ×జఒజు యూనివర్సిటీ కన్యాకుమారి తమిళనాడు గారు గౌరవ అతిథి గా మరియు స్నాతకోత్సవ వక్తగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. అలాగే వివిధ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన యూనివర్సిటీ టాపర్లకు గౌరవ చాన్సిలర్ గారి చేతుల మీదుగా 45 బంగారు పథకాలను అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు పి హెచ్.డి పట్టాలు, అర్హులైన స్కాలర్లకు డిగ్రీ సర్టిఫికెట్లను ప్రదానం చేస్తారన్నారు. 130 మంది పైగావిద్యార్థులకు జేఎన్టీయూఏ అనుబంధ స్వయం ప్రతిపత్తి మరియు ప్రభుత్వ కళాశాలలో నుండి 40,782 మంది అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ఈ కార్యక్రమంలో అధికారికంగా పట్టాలను ప్రధానం చేయనున్నట్లు వైస్ ఛాన్సర్ తెలిపారు. ఈ సందర్భంగా...గత ఏడాది కాలంలో యూనివర్సిటీ సాధించిన ప్రగతి పరిశోధనలు మరియు ర్యాంకింగ్ వివరాలను గౌరవ వైస్ ఛాన్సర్ హెచ్ సుదర్శన్ రావు గారు వార్షిక నివేదికను సమర్పించడం జరుగుతుంది.

ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ కృష్ణయ్య, ప్రొఫెసర్ దేవన్న, డైరెక్టర్ ఆఫ్ ఎమ్మెల్యేషన్స్ నాగ ప్రసాద్, డి ఎ పి ప్రొఫెసర్ ఎస్. వి. సత్యనారాయణ, పి ఆర్ ఓ ప్రొఫెసర్ ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల హక్కుల కోసం పోరాడిన అమరుడు, మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ కు ఘనంగా నివాళులు!



**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 5:** పేద దళిత కుటుంబంలో పుట్టి దళితుల హక్కుల సాధనకు అవిరామ కృషి చేసిన సంఘ సంస్కర్త,తన పాలన దక్షితతో దేశానికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని కీ.శే.డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణం గాంధీనగర్ లొ ఉన్న కీ.శ్రీ.డాక్టర్.బాబు జగజ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు".ఈ సందర్భంగా +ఋూ జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్ నాయక్ మరియు సోషల్ మీడియా విభాగం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన యోధుడు,భారతదేశ స్వాతంత్ర్యం కోసం పాటు పడిన మహోన్నతుడని అతి చిన్న వయసులో(27 సంవత్సరాలు)బీహార్ లొ మొట్టమొదటి ఎమ్మెల్యే గా గెలిచిన వ్యక్తి అని,50 సంవత్సరాలు సుధీర్ఘంగా పార్లమెంట్ మెంబెర్ గా ఉన్న ప్రపంచంలొనే మొట్టమొదటి వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో చెన్నారెడ్డి,షేక్ దాదు,నాగేంద్ర,గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి





**అంకుశం న్యూస్ పుట్టపర్తి ఏప్రిల్ 05:** భారతదేశ మాజీ ఉప ప్రధాని, సమతావాది డా.బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఆదివారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని ౹ా+=ా హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ మరియు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, దేశానికి బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. విజయసారధి, జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారి మోహన్ రామ్, బి.సుదర్శన్ పిడి ాూవీఖూ,శ్రీమతి ఎన్.టి. రామాంజినమ్మ (ఎస్సి కమిషన్ సభ్యురాలు), శ్రీ బేకరీ గంగాధర్ గారు (ఎస్సి కార్పొరేషన్ డైరెక్టర్), డీవీఎంసీ సభ్యులు శ్రీ పైపల్లి నరసింహ ఎస్. రంజినేయులు, పైపల్లి గంగాధర్ గారు, ఎం.ఎన్. మూర్తి (మాజీ డీవీఎంసీ సభ్యులు), శ్రీ రామకృష్ణ (హైకోర్టు అడ్వకేట్), శ్రీమతి అరుణ గారు (ధర్మవరం మార్కెట్ యార్డు చైర్మన్), హనుమప్ప (జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి), పత్తి చంద్రశేఖర్ (ఏపీ స్టేట్ ఇరిగేషన్ కోఆపరేషన్ డైరెక్టర్), వివిధ శాఖల అధికారులు, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో ఘనంగా 119 వ డా.. బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు !

**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 5:** దళిత జన సంక్షేమ నేత, మాజీ ఉప ప్రధాని డా బాబూ జగజ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డా. బి ఆర్. అంబేద్కర్ బహుజన సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకల బాలకృష్ణ, టీడీపీ మీడియా ప్రతినిధి కేసీగాళ్ల శ్రీ నివాసులు తదితరులు ఆదివారం బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఆయన బాట లో అందరూ నడుచుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమర యోధుడి గా అఖండ భారతావనికి విశేష సేవలు అందించిన గొప్ప స్ఫూర్తి కల యోధుడికి ఘనంగా నివాళు లు అర్పించారు.



## రాప్తాడు చెరువు అభివృద్ధి పనులు హర్షణీయం

- టీడీపీ మండల ఇంచార్జి ధర్మవరపు మురళికి మత్స్యకారుల ఘన సన్మానం



**రాప్తాడు అంకుశం న్యూస్ ఏప్రిల్ 5:** మండల కేంద్రంలోని చెరువు కట్ట, పరిసర ప్రాంతాన్ని రూ.50 లక్షల నిధులతో సుందరీకరిస్తుండటంపై మత్స్యకార సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యే పరిటాల సునీత సోదరుడు, టీడీపీ మండల ఇంచార్జి ధర్మవరపు మురళిని మత్స్యకారుల సంఘం మత్స్యకార సంఘం అధ్యక్షుడు జూటూరు రామకృష్ణ, ఉపాధ్యక్షులు పెద్ద మాదయ్య, సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.

- వారు మాట్లాడుతూ.. దశాబ్దాలుగా చెరువు కట్ట మరమ్మతులకు నోచుకోక శిథిలావస్థకు చేరిందన్నారు. పరిటాల సునీత రెండోసారి ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టాక చెరువుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం శుభపరిణామమని పేర్కొన్నారు.
- చెరువు కట్టను బలోపేతం చేయడంతో పాటు, ప్రజల కోసం వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం, కట్టకు ఇరువైపులా మొక్కలు నాటించి పచ్చదనాన్ని పెంపొందించడం, పిల్లల కోసం వ్యాయామ పరికరాలతో కూడిన పార్కును నిర్మించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ధర్మవరపు మురళికి పూలమాల వేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మత్స్యకార సభ్యులు రాము, రామాంజి, నాగభూషణ, రామ్మోహన్, కరుణాకార్, రాజా, గోపాల్, ముత్యాలు, హరి, శివ, తిప్పన్న తదితరులు ఉన్నారు.

## అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్

- విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్ ( చిన్ని)
- టిడిపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం



**అంకుశం న్యూస్(విజయవాడ) : ఏప్రిల్ 5** :అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు బాబు జగజ్జీవన్ రామ్ అని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. టిడిపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ నేతృత్వంలో విజయవాడ శిఖమణి సెంటర్లో జరిగిన మాజీ దేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో ఎంపీ చిన్ని పాల్గొన్నారు.



ముందుగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి టిడిపి ఎస్సీ సెల్ నాయకులతో కలిసి ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని) పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేసినేని చిన్ని మాట్లాడుతూ దేశ అభ్యున్నతిలో ఉప ప్రధానిగా, క్యాబినెట్ మంత్రిగా దేశానికి బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు మరువ లేనివన్నారు. పేదల అభ్యున్నతి కోసం, దళితుల హక్కుల సాధన కోసం శ్రమించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్ళటమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులతో సైతం కలిసి ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని) బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సొంగా , పి క్లైవ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సీఎం పర్యటన ప్రశాంతంగా ముగిసేలా సమిష్టిగా కృషి చేద్దాం

-- జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం ఏప్రిల్ 5** :అనంతపురం జిల్లా యాడికిలో సీఎం చంద్రబాబు నాయుడు పర్యటనలో ఎటువంటి లోపాలు ఉండకూడదని పోలీసులు సమిష్టిగా పటిష్ట భద్రత నిర్వహించాలని అందరూ సమన్వయం చేసుకుంటూ వారికి కేటాయించిన స్థలంలో జాగ్రత్తగా వ్యవహరించాలని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ పోలీస్ అధికారులకు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం జిల్లాలోని యాడికి మండలంలో పర్యటించనున్నారు. ఈనేపథ్యంలో.. జిల్లా ఎస్పీ జగదీష్. ఆధ్వర్యంలోపటిష్ట బందోబస్తు నిర్వహించేందుకు ఈరోజు యాడికిలోని టిటిడి కళ్యాణ మండపంలో బందోబస్తులో పాల్గొననున్న పోలీసు అధికారులతో ఎస్పీ జగదీష్ ప్రత్యేక సమావేశం నిర్వహించి ఏమి చేయాలో, ఏమి చేయకూడదో దిశానిర్దేశం ఎస్పీ జగదీష్ చేశారుయాడికి మండలం వేములపాడు గ్రామంలోని కస్తూర్బా పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ తో మొదలు సీఎం గారు పర్యటించే యాడికి మార్కెట్ యార్డు సభా ప్రాంగణం, సభా వేదిక, వీవీఐపీ ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, మీడియా గ్యాలరీ, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలను మరియు పెండేకల్లు రిజర్వాయర్ తీర ప్రాంతంలో ఎస్పీ గారు స్వయంగా పరిశీలించి, కట్టుదిట్టంగా బందోబస్తు ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ జగదీష్ సూచించారు.అలాగే ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక రూట్ మ్యాప్ అమలు చేయడం, ప్రత్యామ్నాయ మార్గాలను ప్రజలకు ముందస్తుగా తెలియజేయడంతో పాటు వాహన రాకపోకలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ జగదీష్ఆదేశించారు. ఈసమావేశంలో తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ట్రైనింగ్ అధికారి అశ్విన్ మణిదీప్ మరియు పలువురు అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సి.ఐ లు, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.



## అనంతలో 6న కలెక్టరేట్ లో నిర్వహించే పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ రద్దు

- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అంకుశం న్యూస్ అనంతపురం, ఏప్రిల్ 05 :** అనంతపురం జిల్లా అనంతపురం పట్టణంలోఈనెల 6వ తేదీన సోమవారం రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ గారు, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేస్తున్నందున, ప్రోటోకాల్, తదితర ఏర్పాట్ల దృష్ట్యా.. అదే రోజున నగరంలోని కలెక్టరేట్ లో నిర్వహించ తలపెట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని, కలెక్టరేట్ కి అర్జీదారులు ఎవరు రాకూడదని సూచించారు.